227

విషయము నం. 130 :

రి.క.నెం.364/82-బి3,

విషయము :- నగరాభివృద్ధి సంస్థ, విశాఖపట్నం - అధికారములు - సెక్షను 56 - ఆంధ్ర ప్రదేశ్ అర్బన్ ఏరియాస్ డెవలప్‌మెంటు చట్టం, 1975 - నగరాభి/ నగరపాలక సంస్థ, విశాఖపట్నం కమీషనరు వారికి - బదలాయింపు గురించి - అనుమతి కోరడమైనది.

---

ఏజెండా నోటు :

నగరాభివృద్ధి సంస్థ, విశాఖపట్నం తీర్మానము నెం.31, తే/12-04-1986దీన కొన్ని అధికారములను, కమీషనరు, నగరపాలక సంస్థ, విశాఖపట్నం వారికి సెక్షను-13,14,15, 42 నుండి 55 ఆంధ్ర ప్రదేశ్ అర్బన్ ఏరియాస్ డెవలప్‌మెంటు, 1975 చట్ట పరిధిలో బదలాయింపు చేసి యున్నారు. పైన పేర్కొన్న బదలాయింపు యొక్క కాల పరిమితి తే/31-07-1992దీతో ముగియును. నగరపాలక సంస్థకు అధికార బదలాయింపునకు సంబంధించిన ప్రకటన ఆంధ్రప్రదేశ్ రాజపత్రములో తే/11-07-1991దీన ముద్రించి యున్నారు. తదుపరి ప్రభుత్వం వారు ఉత్తర్వులను క్ర.నెం.502,ఎం.ఏ., తే/23-10-1991దీనన్ నగరపాలక సంస్థకు కొన్ని అధికారములను బదలాయిస్తూ జారీ చేసి యున్నారు.

కమీషనరు, నగరపాలక సంస్థ, శ్రీ విశాఖపట్నం వారు, నగరాభివృద్ధి సంస్థ, విశాఖపట్నం వారికి కొన్ని అధికార బదలాయింపులను అనగా అనధికార గృహ నిర్మాణములకు నోటీసులు యిచ్చుటకుగాను నేరుగా సిటీ ప్లానరు, నగరపాలక సంస్థ, విశాఖపట్నం వారికి సంక్రమింపజేస్తూ, అధికారములు బదలాయింపు చేయుమని కోరి యున్నారు. మరియు అనధికార గృహ నిర్మాణములు కూల్చుట మరియు కట్టడముల యొక్క అనుమతి కొరకు కమీషనరు, నగరపాలక సంస్థ, విశాఖపట్నం వారికి మాత్రమే బదలాయింపు చేయుమని కోరి యున్నారు.

కావున, సదరు ప్రతిపాదనలు, నగరాభివృద్ధి సంస్థ విశాఖపట్నం వారి అనుమతి కొరకు కోరడమైనది.

వాయిదా వేయబడినది.